క్లుప్తంగా

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



మంటలను ఆర్పే విధానాన్ని చూపిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అద్దంకి రూరల్: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అద్దంకి అగ్నిమాపక అధికారి కె. సునీల్ కుమార్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక మధురానగర్ అపార్ట్‌మెంట్ వద్ద మహిళలకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ప్రమాదం సంభవించినప్పుడు భయపడకుండా ధైర్యంగా ఉండాలన్నారు. మంటలు ఆర్పే విధానాన్ని చేసి చూపించారు.

పురాతన కట్టడాలు దేశ సాంస్కృతిక వైభవానికి చిహ్నాలు

- ఏకేయూ డీన్ డాక్టర్ డి.వెంకటేశ్వరరెడ్డి

ఒంగోలు: మనదేశంలోని ప్రాచీన కట్టడాలు దేశ సాంస్కృతిక వైభవానికి చిహ్నాలు అని, వాటిని కాపాడుకుని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ డి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక యూనివర్శిటీ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన ప్రపంచ వారసత్వ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అనేక పురాతన కట్టడాలు ఉన్నాయన్నారు. చందవరం, దూపాడు, భైరవకోన, దేవరంపాడులోని స్థూపం, అనేక దేవాలయాలు, చర్చిలు, మసీదులు ఇలా అనేక కట్టడాలు ఉన్నాయన్నారు. ఒంగోలులోని టంగుటూరి ప్రకాశం పంతులు నివాసమైన ఐలాండ్ విల్లాని పరిరక్షించుకోలేకపోవడం దురదృష్టకరమని మిగిలిన వారసత్వ కట్టడాలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయానికి చెందిన పలువురు ఆచార్యులు పాల్గొన్నారు.

ఈతముక్కల పాలిటెక్నిక్ కాలేజీలో ఉచిత శిక్షణ

కొత్తపట్నం: మండలంలోని ఈతముక్కల ఎస్‌యువీఆర్ఎస్ఆర్ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ వి.ఏసు ప్రసాదరావు తెలిపారు. ఈ నెల 19 నుంచి ఉదయం 9 గంటల నుంచి 12.30 వరకు తరగతులు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 8919693460, 8019698620 నంబర్లను సంప్రదించాలని కోరారు.

మంచినీటి సమస్య ఉంటే సమాచారమివ్వండి

- 98499 07314 నంబరుకు వివరాలు అందించండి
- నగర కమిషనర్ వెంకటేశ్వరరావు వెల్లడి

ఒంగోలు సబర్బన్: ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో మంచినీటి సమస్య ఉంటే వెంటనే కార్యాలయం దృష్టికి తీసుకురావాలని కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు కమిషనర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వేసవికాలం దృష్ట్యా ఆయా ప్రాంతాల్లో మంచినీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే నగరపాలక సంస్థ దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్య ఉన్న ప్రాంతాల్లో మంచినీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తామన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలన్నారు. మంచినీటి సమస్య ఉన్న ప్రాంతాల్లోని ప్రజలు నగరపాలక సంస్థ అసిస్టెంట్ ఇంజినీర్ కె.బాలకోటయ్య ఫోన్ నంబర్ 98499 07314కు సమాచారం ఇవ్వాలని కోరారు.

1 నుంచి సమ్మర్ కోచింగ్ క్యాంపులు

ఒంగోలు: జిల్లాలో మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు 50 సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహించనున్నట్లు స్టెప్ సీఈఓ బాబూరావు, చీఫ్ కోచ్ రాజరాజేశ్వరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 121106840 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రచారభేరి

చీమకుర్తి: కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 30వ తేదీ వరకు సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో ప్రచారభేరీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సీపీఎం నాయకులు పమిడి వెంకట్రావు, ఎస్‌కే మాబు తెలిపారు. మంగళవారం చీమకుర్తిలోని సీపీఎం కార్యాలయంలో ప్రచారభేరీకి సంబంధించిన వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఏళ్ల తరబడి ప్రజలు త్యాగాలు చేసి సంపాదించిన స్థాపించుకున్న ప్రభుత్వరంగ సంస్థలను అంబానీ, అదానీలకు కట్టబెట్టడంపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 30న సంతనూతలపాడులో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ప్రజల వద్దకే పాలన తెచ్చిన సీఎం జగన్



కొత్తపాలెం పంచాయతీలో ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఆమంచి



అద్దంకి: మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను చూపుతున్న గ్రామస్తులు, చైతన్య

చినగంజాం: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ప్రజల ముంగిటకే సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి పాలనను తీసుకొచ్చారని పర్చూరు నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం కొత్తపాలెం పంచాయతీ మూలగానివారిపాలెం, రామచంద్రనగర్, పల్లెపాలెం పంచాయతీ పల్లెపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీలోని వైఎస్సార్‌సీపీ నాయకులు డప్పు వాయిద్యాలతో, గజమాలతో స్వాగతం పలికారు. మార్కెట్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కూరగాయల మార్కెట్‌లో వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గడపగడపకు మన ప్రభుత్వం పథకంలో భాగంగా పర్యటించారు. భాగ్యనగర్ ప్రజలు రామాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంటి స్థలాలు, తాగునీరు, అంగన్‌వాడీ భవనం ఏర్పాటు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. మూలగానివారిపాలెంలో మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్‌లను అంటించారు. రామచంద్రనగర్, పల్లెపాలెం గ్రామంలో పర్యటించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ, ఈఓపీఆర్డీ కె. స్వరూపరాణి, పీఆర్ ఏఈ డి. దాసు, హౌసింగ్ ఏఈ రాజశేఖర్, ఏఈలు రామకుమార్, గణనారాయణ, కార్యదర్శి బాబురావు, వీఆర్వో రాధిక, వైస్ ఎంపీపీ కాచుకూరి బాబురావు, కొల్లాటి ఏడుకొండలు, ఎం. రాంబాబు, ఆమంచి వెంకట సుబ్బారావు, కొండూరి గోవింద్, గెల్లి వెంకట లక్ష్మీనారాయణ, మారెళ్ళ రామకృష్ణ, కేవీ సుబ్బారావు చౌదరి, పాదర్తి ప్రకాష్, వీవీఆర్ ప్రసాద్, నల్లమోపు సుబ్బారెడ్డి, కేవీ రెడ్డి, మున్నం నాగేశ్వరరెడ్డి, నక్కల కృష్ణ, మేడికొండ సునీల్, పొదిలి రాఘవ, ఏ శ్రీనివాసరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, కె. శివరామిరెడ్డి, జి. సురేష్, మూలగాని కోటిరెడ్డి, ఎం. బాబురావు పాల్గొన్నారు.

అద్దంకి: ప్రజల భవిష్యత్తుకు భరోసాగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిలుస్తోందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం సంతమాగులూరు మండలంలోని మక్కెనవారిపాలెం, కొమ్మాలపాడు గ్రామాల్లో గడప గడపకు వెళ్లి నిర్వహించారు. ప్రతి ఇంట్లో వారి అనుమతితో మా నమ్మకం జగనన్న స్టిక్కర్‌ను అంటించి ఎవరి పాలన ఎలా ఉందో ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. చైతన్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు మార్చిన నేతగా జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని చెప్పారు. గద్దెనెక్కడం కోసం బాబు.. అమలు కాని హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. మండల నాయకులు, జెడ్పీటీసీ అడవి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బల్లికురవ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామాల వారీగా ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారని జేసీఎస్ మండల కన్వీనర్ టి. నరేష్ అన్నారు. మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం వెలమవారిపాలెం, బల్లికురవ, మల్లాయపాలెం, కూకట్లపల్లి, కొమ్మినేనివారిపాలెం, ఎస్ఎల్ గుడిపాడు, అంబడిపూడి, ఉప్పుమాగులూరు గ్రామాల్లో బ్రోచర్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల అనుమతితో ఇంటింటికీ స్టిక్కర్లు అంటించారు.

తిమిడెదపాడు (కారంచేడు): గ్రామాల్లో ప్రతి ఇంటా జగనన్నే మా నమ్మకం కార్యక్రమం ముమ్మరంగా సాగుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కారంచేడు మండల కన్వీనర్ దండా చౌదరిబాబు అన్నారు. మంగళవారం తిమిడెదపాడులో ఏర్పాటు చేసిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పర్యటించారు. గత ప్రభుత్వాల్లో ఎన్నడూ చూడని అభివృద్ధి, సంక్షేమం ఉందనే సంతోషం ప్రతి ఒక్కరిలో కనిపిస్తోందన్నారు. దండా వాసు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు. కారంచేడు కాలువ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్, దగ్గుబాటి రామకృష్ణ, యార్లగడ్డ పాపారావు, అంజి, గర్నెపూడి ప్రసాద్, దగ్గుబాటి సుధాకర్ పాల్గొన్నారు.



బల్లికురవ: వెలమవారిపాలెంలో బ్రోచర్లు అందజేస్తున్న మండల జేసీఎస్ కన్వీనర్ నరేష్



కారంచేడు: తిమిడెదపాడులో ఇంటింటికీ సర్వే నిర్వహిస్తున్న మండల కన్వీనర్, గృహ సారథులు



దైవాలరావూరులో పాల్గొన్న స్థానికులు

మేదరమెట్ల: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా కొరిశపాడు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం మా నమ్మకం నేవ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళిని గహసారథులు, వలంటీర్లు, కన్వీనర్లు, స్థానిక నాయకులు ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. దైవాలరావూరులో స్థానిక నాయకులు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు.

మిషన్ వాత్సల్యకు దరఖాస్తుల ఆహ్వానం



మాట్లాడుతున్న రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి

అద్దంకి రూరల్: అనాథ బాలలకు ఆర్థిక చేయూత అందించేందుకు మిషన్ వాత్సల్య పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. మంగళవారం స్థానిక ప్రకాశం ఉన్నత బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని వసతులను, మధ్యాహ్న భోజనాన్ని, తరగతి గదులు, రికార్డులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల్లోపు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న తల్లిదండ్రులు కోల్పోయిన, నిరాదరణకు గురైన, అనాథ బాలలు మిషన్ వాత్సల్య పథకం ద్వారా ఆర్థిక భరోసానిస్తుందన్నారు. ఈనెల 30 వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పెంపుదల చేసినట్లు చెప్పారు. హెచ్‌ఎం పీవీ రాఘవరావు, ఎస్సై ఆదిలక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పేరం సుధాకరరెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు సుంకర శ్రీదేవి, మండవ నాగేశ్వరరావు, జానీ బెగం తదితరులు పాల్గొన్నారు.

కళ్ల జోళ్ల పంపిణీ



కళ్ల జోళ్లు పంపిణీ చేస్తున్న ఇన్‌చార్జ్ హెచ్‌ఎం

చినగంజాం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సౌజన్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 29 మంది కంటి చూపు మందగించిన విద్యార్థులను గుర్తించి కంటి అద్దాలు మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఎస్. నరసింహారావు కళ్ల అద్దాలను పంపిణీ చేశారు. డాక్టర్ వైఎస్సార్ కంటి పరీక్షల్లో భాగంగా 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు, శుక్లాలు ఉన్న వారిని గుర్తించి గత మార్చి 26న పెద్ద కాకాని శంకర కంటి ఆసుపత్రి పంపించి శుక్లాల ఆపరేషన్ 16 మందికి ఉచితంగా చేయించారు. మంగళవారం వారికి కంటి అద్దాలు, మందులు, పారామెడికల్, ఆప్తాల్మిక్ అధికారి ఎస్. సుధాకరరావు పంపిణీ చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ ఎస్. హరిప్రసాద్, పీవీ సుబ్బారావు పాల్గొన్నారు.

దట్టంగా కురిసిన పొగ మంచు

మద్దిపాడు: మండలంలో మంగళవారం తెల్లవారు జామున దట్టంగా పొగమంచు కురిసింది. పొగమంచు దెబ్బకు రెండు అడుగుల ముందు ఉన్న వాహనాలు కూడా కనిపించలేదు. ఉదయం విపరీతంగా మంచు కురిసి మధ్యాహ్నం నుంచి ఎండ భారీగా పెరిగింది. ఉదయం మంచు, మధ్యాహ్నం ఎండ విపరీతంగా ఉండడంతో మండలంలోని ప్రజలు పలువురు ఉదయమే పనులు ముగించుకుని ఇంటి పట్టున ఉండిపోయారు. ఉదయం జాతీయ రహదారిపై వాహనాలు కూడా చాలా నెమ్మదిగా ప్రయాణించాయి. ఈ పొగ మంచు వలన పొగాకు లేత తోటలకు అనువుగా ఉంటుందని రైతులు పేర్కొన్నారు.



మండల కేంద్రం మద్దిపాడు వద్ద మంగళవారం తెల్లవారు జామున దట్టంగా కురిసిన పొగ మంచు

గృహ నిర్మాణాలు పూర్తి చేయించండి

బల్లికురవ: ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా జగనన్న కాలనీలు, సొంత స్థలాలకు మంజూరు చేసిన పక్కా గృహాలను తక్షణమే పూర్తి చేయించాలని ఎంపీడీవో సీహెచ్ కృష్ణ కోరారు. మంగళవారం స్థానిక పరిషత్ కార్యాలయంలో 20 సచివాలయాల్లోని సెక్రటరీలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు, గృహ నిర్మాణ శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలానికి 576 ఇళ్లు మంజూరు కాగా ఇంకా 120 ఇళ్ల నిర్మాణాలు నేటికీ చేపట్టకపోవటం పట్ల ఎంపీడీవో అసహనం వ్యక్తం చేశారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 1.8 లక్షల నగదు, డీఆర్‌డీఏ ద్వారా రూ. 35 వేలు అందజేస్తున్నామని చెప్పారు. నిర్మాణ పనులు చేపట్టని జగనన్న కాలనీ లబ్ధిదారులు తనకు కేటాయించి ప్లాట్‌ను అప్పగించాలని ఎంపీడీవో కోరారు. ఏఈ దుర్గా రమేష్, ఈవోఆర్డీ జి. సీతామహాలక్ష్మి మాట్లాడారు.

శింగరకొండ దర్శిని



అలంకరణలో ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయణం చైత్ర మాసం ఉత్తరాభాద్ర నక్షత్రం చతుర్థశి తిథి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర మంగళవారం తెలిపారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం, మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన



ఇనమనమెళ్లూరులో ఉపాధికూలీలు నిర్మిస్తున్న ఫీల్డ్ ఛానల్ పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డితో సర్పంచ్ ఏడుకొండలు

మద్దిపాడు: మండలంలోని ఇనమనమెళ్లూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, గ్రామ సర్పంచ్ ఏకుల ఏడుకొండలు మంగళవారం పరిశీలించారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఏర్పాటు చేస్తున్న ఫీల్డ్ ఛానల్‌ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధి కావాలని అడిగిన ప్రతి ఒక్కరికీ జాబ్‌కార్డు ఇవ్వాలన్నారు. ప్రస్తుతం వేసవిలో కూలి రేట్లు పెంచారని, నిర్ణీత కొలతల ప్రకారం పని చేస్తే రోజుకు రూ.272 వస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరికీ 100 రోజులు పనిదినాలు చూపాలని ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు. కార్యక్రమంలో వారి వెంట జేఈ కిషోర్‌కుమార్, ఎఫ్ ఏ సుసేంద్ర, కూలీలు, మేట్లు పాల్గొన్నారు.

చీరాల అభివృద్ధికి సహకరించండి



జాయింట్ కలెక్టర్ శ్రీధర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

చీరాల టౌన్: నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి చీరాల అభివృద్ధికి ప్రత్యేకంగా సహకారాన్ని అందించాలని నూతన జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్‌ను ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కోరారు. మంగళవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్‌తో చీరాల ఎమ్మెల్యే కరణం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. చీరాల నియోజకవర్గంలో ఉన్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న వివిధ పనులు, చీరాలకు అత్యవసరంగా చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై జేసీతో ఎమ్మెల్యే కరణం బలరాం చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చీరాల నియోజకవకర్గంలో పేదలు, చేనేతలు, రోజువారీ కూలీలు అధికంగా ఉన్న ప్రాంతంలో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించి అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని జేసీని కోరారు.

ఇంటింటా సంక్షేమ పథకాలు



అద్దంకి: సంక్షేమ పథకాలు వివరిస్తున్న బాచిన కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: ముఖ్యమంతి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని బొమ్మనంపాడులో కృష్ణచైతన్య ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మూడో రోజు నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్న సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఎంపీపీ అవిశెన జ్యోతి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, సర్పంచ్ శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.



రైతు భరోసాకేంద్రాన్ని ప్రారంభిస్తున్న కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలతో ప్రజలకు ఎంతో జరుగుతోందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం రాత్రి బొమ్మనంపాడు గ్రామంలో నూతన సచివాయ భవనం, రైతు భరోసాకేంద్రాన్ని ప్రారంభించారు. వ్యవసాయాభివృద్ధికి కావాల్సిన అన్ని సదుపాయాలు రైతు భరోసా కేంద్రాల్లో అందుతున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యే బీసీహెచ్ గరటయ్య మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగుతోందన్నారు. అద్దంకి మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, మండల వ్యవసాయాధికారి కె. వెంకట కృష్ణ, విద్యుత్ శాఖ ఈఈ మస్తాన్‌రావు, నాయకులు అవిశెన ప్రభాకరరెడ్డి, సందిరెడ్డి రమేష్, ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



చీరాల: విజయనగర్ కాలనీ ప్రజలకు ప్రభుత్వం అందించిన లబ్ధిపత్రాలను అందిస్తున్న కరణం వెంకటేష్

చీరాల: ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమని చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. మంగళవారం మండలంలోని విజయనగర్ కాలనీ పంచాయతీలోని సచివాలయ పరిధిలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. గడప గడపకు వెళ్లి కుటుంబ సభ్యులను పలకరించి ప్రభుత్వం అన్ని వర్గాల వారికి అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నారన్నారు. వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, ఏపీఎం సుబ్బారావు, పంచాయతీ సెక్రటరీ గౌస్, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు మోషే, పవన్ పాల్గొన్నారు.

దుకాణాల ఏర్పాటుకు టెండర్ల ఆహ్వానం

బల్లికురవ: బల్లికురవలో నాలుగు రోడ్ల కూడలిలోని రోడ్డు మార్జిన్‌లలో ఆక్రమణ తొలగింపుతో బస్టాండ్ స్థలాన్ని అద్దెకు ఇచ్చేందుకు టెండర్లు ఆహ్వానించినట్లు అద్దంకి డిపో మేనేజర్ బి.రామ్మోహనరావు మంగళవారం తెలిపారు. ఎల్. షేపులో అద్దంకి, మార్టూరు వెళ్లే రోడ్డులో 28 దుకాణాల ఏర్పాటుకు 10,15 అడుగుల పొడవు వెడల్పుతో అద్దెకిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. 26 వరకు టెండర్ ఫారాలను పొందవచ్చని రూ. 10 వేలు ధరావత్తుతో 27న ఒంగోలు ఆర్ఎం కార్యాలయంలో టెండర్‌లు ఓపెన్ చేస్తారని వివరించారు.

